

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్ కామారెడ్డి

నిజామాబాద్, కామారెడ్డి | సంపుటి : 06 | మంగళవారం | 30-07-2024 | పేజీలు : 02 | వెల : 03.00

## పంచాయతి ఎన్నికలపై సర్కార్ ఫోకస్......



- పంచాయతీ ఎన్నికలపై సర్కార్ ఫోకస్.. 33 జిల్లాల కలెక్టర్లకు CS కీలక ఆదేశం..!

హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) : వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కసరత్తును ప్రభుత్వ యంత్రాగం స్పీడప్ చేసింది. ఈ క్రమంలోనే వచ్చే నెల (ఆగస్ట్) 2, 3 తేదీల్లో ప్రతి జిల్లా నుండి ఐదుగురికి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఈసీ శిక్షణ ఇవ్వనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఈ ఏడాది జనవరిలో గ్రామ పంచాయతీల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ లేకపోవడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. దీంతో వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే, పాత బీసీ రిజరేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా లేక.. రాష్ట్రంలోని బీసీ ఓటర్లను లెక్కించి బీసీ కమిషన్ ఇచ్చిన నివేదికగా ఆధారంగా ఎన్నికలు కండక్ట్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.



## మహారాష్ట్రకు బదిలీ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్...

- రాజ్ భవన్ లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్ రెడ్డి...
- మహారాష్ట్రకు బదిలీ అయిన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్...
- రేపు కొత్త గవర్నర్ గా జిష్ణుష్ణదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం.



హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) : పస్తుతం ఇన్చార్జ్ గవర్నర్గా ఉన్న సి.పి. రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ అయ్యారు.రాష్ట్ర కొత్త గవర్నర్ జిష్ణ దేవ్ వర్మ ఈనెల 31న రాజభవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, భట్టి అదేవిధంగా పలువురు మంత్రులు కలిసి రాజభవన్ లో మర్యాదపూర్వకంగా రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రుణ మాఫీ

- రూ.లక్ష నుండి లక్షాయాభై వేల రూపాయల వరకు ఉన్న రుణాలను మాఫీ
- గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) : శాసనసభ ప్రాంగణములో తేదిః 29.07.2024 నాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. లక్ష నుండి లక్షాయాభై వేల రూపాయల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయుటకు నిశ్చయించడమైనదని గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యము ఉన్న అన్ని రైతువేదికలలో ప్రత్యక్ష ప్రసారం చేయుటకు ఏర్పాట్లు చేయబడినవని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో రూ. లక్ష




వరకు జరిగిన రుణమాఫీలో సందేహాలు ఉన్న రైతులు, అక్కడ ఉన్న అధికారులతో, బ్యాంకర్లతో నివృత్తి చేసుకోవల్సిందిగా, తదనంతరము రూ. లక్షన్నర వరకు జరిగే రుణమాఫీ కార్యక్రమాన్ని వీక్షించవలసిందిగా రైతుసోదరులకు విజప్తి చేశారు.మా ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు అని విమర్శించిన పెద్దలకు, గత ప్రభుత్వం అనుసరించిన అసమంజస విధానాలను గుర్తు చేయదల్చుకొన్నానని "ప్రతీ సంవత్సరం ఒక కొత్త విధానంతో రైతాంగాన్ని ఆందోళనలోకి నెట్టడమే వారి విధానంగా వుండేది, ప్రత్తి వద్దు అన్నారు ఒక సంవత్సరం, రైతులు వారి మాటలు నమ్మి కంది పంట వేస్తే కందులు కొనే నాధుడే లేరు, పంట కాలనీలు అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు ఒక సంవత్సరం, తరువాత దాని ఉసే లేదు, వరి వేస్తే ఉరి అన్నారు ఆ మాట నమ్మి మొక్కజొన్న వేస్తే కొనుగోలు సమయానికి మొహం చాటేశారు. సన్నాల సాగు అని సన్నాయి నొక్కులు నొక్కి తీరా మార్కెటింగ్ కి వచ్చేసరికి బోనస్ కాదు కదా మద్దతు ధర కూడా దక్కలే. ఇంకా రుణమాఫీ 2014 కానీ 2018 కానీ అసలు రుణ మాఫీ పథకాలల కాకుండా, అవి వడ్డీ మాఫీ పథకాలుగా ప్రతీ రైతు చెప్తాడు.


మొదటి సారి నాలుగు విడతలుగా, రెండవ సారి 5 వ సంవత్సరములో కొద్దిమందికి ఇవ్వడం వలన రైతులకు కేవలం వడ్డీనే మాఫీ అయిందన్న విషయం వారికి కూడా తెలుసు" అని మంత్రి దుయ్యబట్టారు.అంతేకాకుండా, తమ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానములేదని మాట్లాడిన గత ప్రభుత్వ పెద్దలకు, తమది చేతల ప్రభుత్వమని, ఇప్పటికే రుణమాఫీలో రూ. లక్షన్నర వరకు పూర్తి చేసుకొన్నమని, రానున్న నెలలో 2 లక్షలవరకు కూడా మాఫీ చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా రైతుభరోసాకు, పంటలభీమాకు, రైతు కూలీలకు కూడా బడ్జెట్ నిధులు కేటాయింపు చేసుకున్నామని, అదేవిధంగా రైతులను అన్ని పంటలు పండించేలా ప్రొత్సహిస్తామని, అన్ని పంటలకు మద్ధతుధర కల్పించేందుకు తమ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానములో ముందుకెళ్తుందని తెలియచేశారు.

## స్పెషల్ పాలన ఇంకెన్నాళ్లు..?

- కుంటుపడుతున్న గ్రామ పాలన..?
- స్పెషల్ ఆఫీసర్లు తో సమన్వయ లోపం..?
- పరిశుద్ధ లోపం ప్రజల ప్రాణాలకు శాపం..?

2

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 29 (లోకంతీరు) : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ పాలన ముగిసి చాలా రోజులు అవుతుంది. నర్పంచ్ ల పాలన ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం వారి స్థానాలలో స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రస్తుతం స్పెషల్ అధికారులు సెక్రటరీలు యధావిధిగా పని చేయాల్సిన అవసరం బాధ్యతతో కూడుకున్న వ్యవస్థ, ఇలాంటి వ్యవస్థను సమన్వయ లోపం వలన కొన్ని గ్రామాలలో చాలా రకాల అత్యవసర పనులు, అదేవిధంగా పారిశుద్ధ్యం, మంచినీరు, ప్రస్తుతరణంలో ఇలాంటి పై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పల్లెల్లో పంచాయతీలు సరిగా పనిచేయక స్పెషల్ పాలన అధికారులు, సెక్రటరీలు సమన్వయంతో కలిసి పని చేస్తే అభివృద్ధి యదా విధంగా కొనసాగుతోంది. కానీ అసలే గ్రామపంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించడం

Edited ,Printed, Published & Downloaded at S.S Printers & File Makers , Pusalagally, Jawahar Road, Town & Dist. Nizamabad -503001 : Telangana State
www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -503002

లోకంతీరు

నిజామాబాద్
కామారెడ్డి


పేజి-2

నిజామాబాద్, కామారెడ్డి | సంపుటి : 06 | మంగళవారం | 30-07-2024 | పేజీలు : 02 | వెల : 03.00

# ఇందూర్ సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తిన

## – అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్, జులై 30 ( లోకంతీరు ) : నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు ప్రతినిధులని ఓడిపోయిన వారు కాదని ప్రజలు సమస్యలపై తమని అడుగుతారని తను ఎమ్మెల్యే గా గెలిచినప్పటినుండి తన నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి వచ్చిన పాపాన పోలె అని కనీసం 100 మీటర్ల రోడ్ వేసిన దాఖలాలు లేవు అని ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పైన ఎందుకు వివక్షా అని అన్నారు కొడంగల్ నియోజకవర్గంలో పది శాతం నిధులు తమ నియోజకవర్గానికి ఇచ్చిన ఇందూర్ నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని, తన నియోజకవర్గంలో రోడ్స్, డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేక ప్రజలందరు నానా ఇబ్బందులు పడుతు కాలు బయట పెట్టలేని పరిస్థితి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా నగర ప్రజల గోసను అర్థం చేసుకొని ఇందూర్ నగర అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ విషయంలో కెసిఆర్ గారు చెప్పింది ఇందూర్ ప్రజలు ఇప్పటికి మరిచిపోలేదని కెసిఆర్ అల్లుడు వస్తే ఏడ పండుకోవాలి..? కోళ్లని ఏడ కమ్మలి..?మేకను ఏడ కట్టేయాలి..?ఆడపిల్ల బట్టలు ఏడ మార్చుకోవాలి..? ఆడబిడ్డల ఆత్మగౌరవ సమస్య కాదా అని బ్రహ్మాండంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తాం అని, సొంత ఇంటి జాగా ఉంటే 5 లక్షలు ఇస్తామని కళ్ళబోల్లి మాటలు చెప్పి పదేళ్లకు మా




నియోజకవర్గంలో నాగారంలో 396, బైపాస్ లో 252 సాలిసాలని ఇల్లు నిర్మించి వాటిని అర్హులైన వారికీ కేటాయించకుండా అవి శిథిలావస్థలో ఉన్నాయని గత ప్రభుత్వం ఇష్టానుసారంగా G.O కు వ్యతిరేకంగా ఎంపిక చేసిన లిస్ట్ రద్దు చేసి నిజమైన అర్హుల జాబితా ఎంపిక చేసి వారికీ ఇండ్లు కేటాయించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన వారికీ మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు నిజామాబాదు జిల్లాలో ఎంతో మంది చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఉందని గత ప్రభుత్వం 45 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన IT హబ్ ను నిర్మించిన ఇందూర్ జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కడం లేదని ఐ ఐటీ హబ్ లో 680 సీటింగ్ సామర్థ్యం ఉన్న సగానికి పైగ ఖాళీలు ఉన్నాయని, కారణం ప్రముఖ పేరున్న కంపెనీలు లేకపోవడమే అని గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారు కి ఇందూర్ జిల్లాలో IT హబ్ పైన ప్రతేక దృష్టి పెట్టి లీడింగ్ కంపెనీలు తీసుకొచ్చి,అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు,కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీలు తెరుస్తాం అన్నారు కానీ అభివృద్ధికి నిధులు కేటాయించిలేదని జిల్లాలో ఉన్న బోధన్ షుగర్ ఫ్యాక్టరీ,పక్కా జిల్లాలో ఉన్న ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరవడమే కాకుండా వాటి అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.


ఇందూర్ జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ లో నిత్యం సమస్యలే అని విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్న పరిస్థితి ఉందని యూనివర్సిటీ మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు ఇంజినీరింగ్ కళాశాల కూడా మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# స్పెషల్ పాలన ఇంకెన్నాళ్లు..?

( పేజీ తరువాయి )

- కుంటుపడుతున్న గ్రామ పాలన..?
- స్పెషల్ ఆఫీసర్లు తో సమన్వయ లోపం..?
- పరిశుద్ధ లోపం ప్రజల ప్రాణాలకు శాపం..?





వలన కొంత సమస్య ఏర్పడుతూ గ్రామాలను కొన్ని అత్యవసర, నిత్యవసర, పారిశుద్ధ్యం కుంటుపడుతుంది. ముఖ్యంగా వర్షాకాలం సీజన్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుమారు 70% గ్రామ పంచాయతీలలో ఇదేతంగం, గ్రామాలలో సక్రమంగా నిర్వహించలేక పోవడం వల్ల సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు మంచాము పడుతున్నారు. పారిశుద్ధ పనులు నిర్వహించవలసిన స్పెషల్ ఆఫీసర్లు గ్రామ కార్యదర్శులు చేతులు ఎత్తేయడం తో ప్రజలు దోమల బారిన పడి విష జ్వరాలు విజృంభిస్తున్నాయి.పలు గ్రామాలలో విష జ్వరాల బారిన పడుతూ చాలామంది ప్రజలు హాస్పిటల్ ల పాలవుతున్నారు. పనులు చేపించవలసిన పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీలలో నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు.చాలా గ్రామాలలో చెత్తను పారవేసె ట్రాక్టర్లు కూడా గ్రామాలలో తిరగడం లేదు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవని వారు పనికి రావడం లేదు. అని కొందరు కార్మికులు బాధతో నక్కిపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం నిధులు ఇస్తున్నట్టు పత్రికా ప్రకటన చేసిన అమలు కావడం లేదు.? దీనితో మార్మూల గ్రామంలోని ప్రజలు విషజ్వరాల పడి వేలాది రూపాయలు దవఖానాలలో చేసుకుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాలలో వైద్య సదుపాయం కల్పించి,వైద్యం అందించే క్యాంపులు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కాపాడాలని మేధావి వర్గం యువత భావిస్తుంది.

# నేడు రైతు రుణ మాఫీ రెండవ విడత నిధుల విడుదల

## . కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్, జులై 30 ( లోకంతీరు ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మ కంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను మంగళవారం (జూలై 30) ఉదయం 11.00 గంటలకు విడుదల చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో లబ్దిదారులైన రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని తెలిపారు.



# వాహనాల తనిఖీ

బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, జులై 29 ( లోకంతీరు ) : బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో సోమవారం ఎస్సై యాసిర్ ఆరాఫత్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీచేపట్టారు. హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు వాహనాలు ఆపి సరి అయిన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. కానిస్టేబుళ్లు సదానంద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు బీబీపేట శివాలయంలో జలాభిషేఖం

కామారెడ్డి జిల్లా బీబీపేట, జూలై 29 (లోకంతీరు) : జిల్లాలోని బీబీపేట మండలంలోని శివుని గుడిలో శివునికి జలాభిషేకం చేయడం వల్ల బీబిపెట పెద్ద చెరువు గత సంవత్సరంలో రెండుసార్లు నిండింది. కావున ఈ సం. రైతులు అలాగే గ్రామ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని మళ్ళీ ఒకసారి జలాభిషేఖం చేయాలని నిచ్చయించారు. ఈ శ్రావణమాసం రోజున జలాభిషేకం చేస్తే మనకు శివుని ఆశీస్సులతో పాటు అన్ని దేవతల ఆశీర్వాదం ఉంటుందని కోరుకుంటున్నారు. ప్రజలు అష్ట ఆరోగ్యాలతో, సుఖశాంతులతో, పాడిపంటలతో పిల్లాపాపలతో గ్రామస్తులు తెలిపారు.



# మలిదశ ఉద్యమ కార్యకర్తకు పరామర్శ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 29 (లోకంతీరు ) : కామారెడ్డి జిల్లా సదశివనగర్ మండలం కేంద్రం లోని కోతి దేవారెడ్డి తెలంగాణా మలిదశ ఉద్యమకారుడు ఇటీవల వారి మాతృమూర్తి అకాల మరణం చెందినారు. వారిని వారికుటుంబ సభ్యులని మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, సదాశివ నగర్ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, కుప్రియల్ మాజీ ఉప సర్పంచ్ సాయాగౌడ్, జిల్లా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు లింబాద్రి నాయక్ పాల్గొన్నారు.